# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

గురువారం THURSDAY 13.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 277 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## అబిద్ అలీ అస్తమయం



కన్నుమూసిన భారత దిగ్గజ క్రికెటర్

హైదరాబాద్ షాన్ మృతితో తీవ్ర విషాదంలో క్రీడా లోకం

కేటీఆర్ సహా పలువురి సంతాపం › 12

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



బుధవారం ప్రారంభమైన శాసనసభ సమావేశాల్లో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

# గవర్నర్ నోట.. సర్కారు అబద్ధాలు

"అరకొరే అమలు ..అయినా గొప్పలు

## హామీలన్నీ అమలు చేసినట్టు గప్పాలు

కిందపేర్కొన్న పథకాలన్నింటినీ అమలుచేసినట్టుగా రేవంత్ ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో గవర్నర్‌తో ప్రకటన చేయించింది. మరి

**ఈ పథకాలు మీకు అందాయా ? మీరే చెక్ చేసుకోండి**

| | |
|---|---|
| కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసింది. | |
| రైతులకు 12 వేల రైతు భరోసా అందించింది. | |
| ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో రైతు కూలీకి ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నది. | |
| అత్యాధునిక ఆడియో-విజువల్ మీడియా సదుపాయాలతో 566 రైతు వేదికలు ఏర్పాటు చేసింది. | |
| పంటలకు రూ.500 బోనస్ ఇస్తున్నది | |
| 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్నది. | |
| రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నది. | |
| సివిల్స్ అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నది. | |
| ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు కల్పించింది. | |
| ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచింది. | |
| ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు గృహనిర్మాణం, విద్య, ఉపాధి, సామాజిక భద్రత కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నది. | |

- అరకొరే అమలు.. అయినా గొప్పలు
- బీఆర్‌ఎస్ ప్రభుత్వ విజయాలూ కబ్జా
- రైతు వేదికలు కాంగ్రెస్ కట్టినట్టు బిల్డప్
- కృష్ణాలో వాటా సాధించినట్టు కటింగ్

**స్థిరమైన వృద్ధి.. సామాజిక న్యాయం**

- ఆ దిశగా తెలంగాణ రాష్ట్రం ప్రయాణం
- అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ ప్రసంగం
- అన్నీ అసత్యాలేనని బీఆర్‌ఎస్ ఆందోళన
- షేమ్..షేమ్ అంటూ సభ్యుల నినాదాలు

హైదరాబాద్, మార్చి 12(నమస్తే తెలంగాణ): ఎన్నికల హామీలను అరకొరగా అమలుచేసి తామేదో విజయం సాధించినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ నోట గొప్పలు పలికించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా బుధవారం గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న అంశాల్లో చాలావరకు పూర్తిస్థాయిలో అమలుకాని పథకాలే ఉండటం విశేషం. గత ప్రభుత్వం సాధించిన విజయాలను సైతం ప్రస్తుత ప్రభుత్వం తమ ఖాతాలో › 2వ పేజీలో

### ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్

27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు › 2



### గవర్నర్ ప్రసంగమా?.. గాంధీభవన్ ప్రెస్‌మీటా?

- జిష్ణుదేవ్ నోట అన్నీ అసత్యాలు.. రాజ్‌భవన్ స్థాయిని ఈ ప్రభుత్వం దిగజార్చింది
- కాంగ్రెస్ తల్లి, రాజీవ్ విగ్రహాలను మూడేండ్ల తర్వాత గాంధీభవన్‌కు పంపుతం › 2
- పెండ్లిలో చావుడప్పులా గవర్నర్ ప్రసంగం.. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# ఆదాయం లేదు.. సర్కారు నడపలేను!

## మొత్తం పైసలు ఉద్యోగులకిస్త.. ఎట్ల పంచాల్నో మీరే చెప్పండ్రి

- మీరు సహకరించకుంటే మేము జీతాలు ఇవ్వలేం
- అక్కడ ఆమ్దానీయే లేదు.. మీరేమో డీఏలు అడుగుతున్నరు
- 6 గ్యారెంటీలు, 130 స్కీంలకు మరో 22వేల కోట్లు కావాలి
- ఒక నెల ఆశా, మరో నెల అంగన్‌వాడీల జీతాలు ఆపుతున్నం
- సీఎం రేవంత్ అసహనం.. కొత్త లెక్చరర్లకు నియామకపత్రాలు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్ర ఖజానా మొత్తం ఉద్యోగులకు అప్పగిస్తం.. ఎట్లా పంచాల్నో మీరే చెప్పండి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'పైసా పైసా మొత్తం లెక్క అప్పజెప్త. ఒక్క పైసా నా దగ్గర పెట్టుకోకుండా మొత్తం ప్రభుత్వ ఉద్యోగులకు అప్పజెప్త. ఆఖరికి నా నెల జీతం కూడా మీకే ఇస్త.. ఏది ఎట్ల పంచాల్నో మీరే చెప్పండి?' అంటూ ఆయన ఉద్యోగులపై అసహనం వ్యక్తంచేశారు. ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించబోమనుకుంటే జీతాలివ్వలేమని పరోక్షంగా హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఇంటర్ విద్యలో ఎంపికైన 1,292 మంది జూనియర్ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో ఎంపికైన 240 మంది పాలిటెక్నిక్ లెక్చరర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి › 10వ పేజీలో



"ఈ నెల జీతాలివ్వలేని పరిస్థితి ఉంటే రిజర్వ్‌బ్యాంక్‌లో తల తాకట్టుపెట్టి రూ.నాలుగు వేల కోట్లు తెచ్చి జీతభత్యాలిచ్చాం. మీరేమో డీఏలు, కరువుభత్యాలు అడుగుతున్నరు.

-సీఎం రేవంత్‌రెడ్డి

# ఉద్యోగుల ఉద్యమబాట

- ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళనకు కార్యాచరణ
- 31లోపు అన్ని జిల్లాల వారీగా జేఏసీల నిర్మాణం
- ఏప్రిల్ 1 నుంచి దశలవారీగా ఉద్యమాలు
- జూన్ 9న రాష్ట్రస్థాయి మహాధర్నాకు పిలుపు



బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో ఉద్యమకార్యాచరణను ప్రకటిస్తున్న ఉద్యోగ జేఏసీ నేతలు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఉద్యమానికి పూనుకున్నది. ఈక్రమంలో మార్చి నుంచి దశలవారీ ఉద్యమానికి కార్యాచరణను ప్రకటించింది. నాంపల్లిలోని టీఎన్జీవోభవన్‌లో జేఏసీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగులకు ఎదురవుతున్న అవమానాలు, సర్కారు అవలంబిస్తున్న తీరుపై › 10వ పేజీలో

## 20 ఏండ్లు నేనే సీఎం!

సీఎల్పీ సమావేశంలో రేవంత్‌రెడ్డి

- బీఆర్‌ఎస్‌తో టచ్‌లో ఉంటే మీకే నష్టం
- అసెంబ్లీలో బీఆర్‌ఎస్‌ను అడ్డుకోలేదని అసహనం
- గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో ఎలా అడ్డుకుంటామని ఓ సీనియర్ మంత్రి చురక › 5
- సీఎం మాట్లాడుతుండగా వెళ్లిపోయిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేలతో సమన్వయలోపం బహిర్గతం!

## 39వ సారి!

మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్

కేంద్ర మంత్రి జయశంకర్‌తో భేటీ?

› 5








## ఇప్పటికే రాలిన మట్టిపూలు 447

### పొలంలోనే ఉరేసుకున్న కౌలురైతు

- అప్పుల బాధతో ఆత్మహత్య › 10
- పంట ఎండిపోవడంతో కలత
- సిద్దిపేట జిల్లా మంతూర్‌లో ఘటన

### గౌడన్నల పోరాటం తలొంచిన ప్రభుత్వం

- గీతకార్మికులకే నీరాకేఫ్! › 10
- దాని ఆస్తులు కూడా వారికే
- కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీ
- ఒప్పందాలు మార్చుకున్న మంత్రులు పొన్నం, జూపల్లి
- 17న మహాధర్నా వాయిదా

### హర్యానా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సున్నా

- 10 స్థానాల్లో ఒక్కటీ గెలవని హస్తం పార్టీ › 7
- 9 స్థానాలు బీజేపీ కైవసం






# స్పీకర్‌కు సుప్రీం నోటీసు

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై 25లోగా సమాధానం చెప్పాలన్న ధర్మాసనం

### సభాపతి నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ..ఆ పది మంది ఎమ్మెల్యేల్లో ఆందోళన



హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లపై సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసులు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు చేరినట్టు సమాచారం. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఈ నెల 4న విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. స్పీకర్‌కు నోటీసులు జారీచేస్తామని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ నోటీసులను నేరుగా తామే ఇస్తామని, హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా అందజేస్తామని, పిటిషనర్లు కూడా నేరుగా కలిసి ఇవ్వొచ్చని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులు స్పీకర్‌కు చేరినట్టు తెలిసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎన్ని రోజుల్లోగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ నోటీసులకు ఈ నెల 25 లోగా › 5వ పేజీలో

# మహిళా జర్నలిస్టుల అరెస్టు

## అక్రమ కేసులో ఇద్దరు మహిళా జర్నలిస్టుల నిర్బంధం

- ఓ రైతు రైతుబంధు అడిగిన వీడియో పోస్ట్ చేశారని నెపం
- సీనియర్ జర్నలిస్ట్ రేవతి, రిపోర్టర్ తన్వీయాదవ్‌పై కేసు
- తెల్లవారుజామున 4గంటలకే ఇండ్లపై పోలీసుల దాడులు
- కుటుంబసభ్యుల సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లూ స్వాధీనం
- 14 రోజుల పాటు రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు.. కేటీఆర్ ఖండన
- ఇదేం అరెస్ట్?.. విచారణాధికారికి జడ్జి షోకాజ్
- సర్కారుతీరును తప్పుబట్టిన ఎడిటర్స్ గిల్డ్





హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 12(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన ఓ రైతు వీడియోను పోస్ట్ చేయడమే పెద్ద నేరమైంది. ప్రజా సమస్యలను తమ చానల్ ద్వారా ప్రసారం చేయడమే కాంగ్రెస్ సర్కారుకు కంటగింపుగా మారింది. ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం అంటూ మహిళా జర్నలిస్టులను అదుపులోకి › 6వ పేజీలో

# చివరికి కష్టమే!

**కాంగ్రెస్ సర్కార్ ప్రణాళిక లోపం.. రైతులకు శాపం**

- ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు ప్రశ్నార్థకం!
- ఎండిపోతున్న చెరువులు, పంటలు
- బీఆర్‌ఎస్ హయాంలో చివరిదాకా నీరు
- నేడు నీరందించలేని దుస్థితిలో సర్కార్
- చెరువులు నింపే ప్రక్రియపై తీవ్రనిర్లక్ష్యం
- లక్షలాది ఎకరాల్లో పంటపొలాలకు ముప్పు

› 11

